క్లుప్తంగా

శభాష్.. శివయ్య..



కర్లపాలెం: హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష పడేలా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన కర్లపాలెం ఎస్‌ఐ ఎం.శివయ్యను బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం తమ కార్యాలయంలో అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. కర్లపాలెం మండల పరిధిలోని పేరలి గ్రామంలో 2017లో జరిగిన మర్డర్ కేసులో ముద్దాయికి ఇటీవల యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో ఎస్పీ కర్లపాలెం ఎస్‌ఐ శివయ్యను అభినందించారు.

నేడు మండల సమావేశం

చెరుకుపల్లి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఈ నెల 15వ తేదీ బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు పాల్గొంటారని సమావేశంలో మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

గోకర్ణమఠంలో మత్స్యసాగుబడి

నిజాంపట్నం: మత్స్యకారులు మత్స్యకార సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని విలేజ్ ఫిషరిస్ అసిస్టెంట్ వై.శంకర్ తెలిపారు. మండలంలోని గోకర్ణమఠం గ్రామంలో మంగళవారం రెండవ విడుత మత్స్యసాగుబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విలేజ్ ఫిషరిస్ అసిస్టెంట్ శంకర్ మాట్లాడుతూ కొత్తసభ్యులు మత్స్యకార సంఘాలలో చేరాలంటే మత్స్యశాఖ అధికారులు అనుమతి ద్వారా తీర్మానం చేసుకుని చేరవచ్చన్నారు. సంఘంలోని సభ్యులు విధిగా సభ్యత్వ రుసుమును, పొదుపును, తీసుకున్న లోన్‌లను సకాలంలో చెల్లించాలని సూచించారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

ఐలవరం(భట్టిప్రోలు): మండల పరిధిలోని ఐలవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్పొకెన్ ఇంగ్లీష్‌లో రాణిస్తున్న 23 మంది విద్యార్థులకు అల్‌బినా ట్రస్ట్ (గుంటూరు) వ్యవస్థాపకులు సెల్వరాజు సమదుస్తులు, స్టేషనరీని మంగళవారం అందచేశారు. ఇటీవల గ్లోబల్ టీచర్ ప్రైజ్ టాప్ 50లో చోటు సంపాదించిన ఆంగ్లోపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ గూర్చి వివరాలను గూగుల్ ద్వారా తెలుసుకుని సెల్వరాజు మంగళవారం హైస్కూల్‌కు విచ్చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్‌రావు మాట్లాడుతూ ట్రస్ట్ సేవలు అమూల్యమైనవని కొనియాడారు. భవిష్యత్తులో హైస్కూల్‌కు మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తామని ట్రస్ట్ నిర్వాహకులు పేర్కొన్నారు. సెల్వరాజు దంపతులను హైస్కూల్ సిబ్బంది తగు రీతిన సత్కరించారు.

నేడు ఐలవరం-1లో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం ఐలవరం-1 సచివాలయంలో బుధవారం సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరావు మంగళవారం తెలిపారు. అలాగే జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం కూడా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ పిచ్చయ్యశాస్త్రి, కో-ఆప్షన్ సభ్యులు సలీమ్, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ పాలక వర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

నేడు చెరుకుపల్లిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

చెరుకుపల్లి: సమస్యలు పరిష్కరించేందుకు మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నేటి ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు.

అల్లూరులో ఉచిత వైద్యశిబిరం

పిట్టలవానిపాలెం: గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు మండే విజయ్‌కుమార్ తెలిపారు.డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా మండలంలోని అల్లూరు గ్రామంలో బుడేసాహెబ్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అలకాపురం గ్రామ సర్పంచ్ గంగరాజు, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ వాలి శివారెడ్డి,సొసైటీ వ్యవస్థాపకులు రెహమాన్,శ్రీనివాసరావు ఉన్నారు.

నేడు సంగుపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

పిట్టలవానిపాలెం: మండలంలోని సంగుపాలెం గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలని కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ లీలా శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలుత సంగుపాలెం గ్రామంలో నూతనంగా రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఉదయం 11 గంటలకు ప్రారంభించి అనంతరం వై నాట్‌జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.

సభను జయప్రదం చేయాలి

రేపల్లె రూరల్: రజక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 26వతేదీన గుంటూరు-విజయవాడ జాతీయ రహదారిలో జరగనున్న రజక ఆత్మగౌరవ మహాసభను జయప్రదం చేయాలని రజక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాతపాటి అంజిబాబు కోరారు. మహాసభ వాల్‌పోస్టర్‌లను మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. మహాసభకు రజకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో జైభీమ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దోవా రమేష్‌రాంజీ, రజక సంఘం నాయకులు సోమేశ్వరరావు, వెంకటేశ్వరరావు, జీవన్‌కుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కొల్లూరులో సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు



పిట్టువారిపాలెంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న అశ్వినిరెడ్డి



సిరిపూడిలో సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీకృష్ణయ్య



గొరిగపూడిలో డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు



బేతాలు పురంలో కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

ముఖ్యమంత్రి జగనన్నకు అండగా నిలుద్దాం

- బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి
- వేర్వేరు ప్రాంతాల్లో ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు

పిట్టలవానిపాలెం: ప్రతి కుటుంబానికి మేలు చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉందామని బాపట్ల శాసన సభ్యులు కోనరఘుపతి అన్నారు. పిట్టలవానిపాలెం మండలం పోతనకట్టవారిపాలెం గ్రామంలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రజాసంకల్ప యాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని నవరత్న పథకాలు రూపొందించి అమలు చేశారని గుర్తు చేశారు. గ్రామ సచివాలయం వద్ద నవరత్నాల లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం ద్వారా ఎంత లబ్ధి చేకూరిందనే విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ ఎనుములు శివపార్వతి, వైస్ ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి, అల్లూరి సురేష్,బొలగాని సుబ్బారావు, పార్టీ నాయకులు కూసంపూడి దేవేంద్రరాజు, ఎనుముల కోటేశ్వరరావు, అల్లూరి సురేష్, బొలగాని సుబ్బారావు, మండే విజయ్‌కుమార్, బదుగు ప్రకాశరావు, కుంతం ప్రసన్నరాజు, మోదుగుల ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

సిరిపూడిలో...

నగరం: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య చెప్పారు. మండలంలోని సిరిపూడి గ్రామ సచివాలయంలో మంగళవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా జరిగే విధంగా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అమలు జరగాలన్నా, రాష్ట్రాభివృద్ధి సాధించాలన్నా ఆంధ్రప్రదేశ్‌కు జగనే కావాలన్నారు. తొలుత గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించా రు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కరపత్రాలను ఆవిష్కరించారు. సచివాలయ మండల కన్వీనర్ డాక్టర్ రాజా, గ్రామ సర్పంచ్ మేడిబోయిన ఉదయలక్ష్మి, ఎంపీటీసీ నాంచారమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు గణపతి రెడ్డి, నోడల్ ఆఫీసర్ ఆశాజ్యోతి, గ్రామ సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.

ఏపీకి జగనే కావాలి

చెరుకుపల్లి: రాష్ట్ర ప్రజలను కరోనా లాంటి కష్టకాలంలో కూడా అన్ని విధాల ఆదుకున్న మనసున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అని అందుకే ఏపీకి మళ్లీ జగనన్నే కావాలని ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని ఆరేపల్లి సచివాలయం వద్ద మంగళవారం ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం స్థానిక సర్పంచ్ మొగలిపువ్వు కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు, ముందుగా గ్రామంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూల మాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండల రెడ్డి, రాష్ట్ర గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ కామినేని కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్ను కోటేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి, తూము కోటేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

నందాయపాలెంలో..



పాతనందాయపాలెం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: సంక్షేమ పథకాలతో పేదల బతుకులు మెరుగుపరిచిన జగనే మళ్లీ మనకు సీఎంగా కావాలని ఎమ్మెల్యే కోన రఘుపతి చెప్పారు. పాత నందాయపాలెం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత గ్రామంలోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జండా ఎగురవేసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ ఎలాంటి అవినీతికి తావులేకుండా గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా లబ్ధిదారులకే అందజేస్తున్న సీఎం జగన్ మళ్లీ మనకి ముఖ్యమంత్రిగా కావాలని కోన రఘుపతి తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ క్రియాశీలక కార్యకర్త రావి వెంకటేశ్వరరెడ్డి ఎమ్మెల్యే కోన రఘుపతి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వెంకటేశ్వరరెడ్డికి ఎమ్మెల్యే కోన రఘుపతి వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, ఆట్ల అయ్యప్పరెడ్డి, చీరాల సత్యనారాయణరెడ్డి, తాండ్ర సాంబశివ రావు, కాగిత బుల్లియ్య, ఆసిఫ్‌అలీ, అక్కల శ్రీనివాసరెడ్డి, మరకా పెద వెంకటేశ్వర్లు, మందపాటి పరమానందకుమార్, ఆట్ల నాగేశ్వరరెడ్డి, కంకిపాటి నాగరాజు, పోతురాజు వెంకటేశ్వరమ్మ, అక్కల రమణారెడ్డి, గొర్రుముచ్చు మీరయ్య, నాగార్జునరెడ్డి, షంషీర్, మార్పు బెనర్జి తదితరులు ఉన్నారు.

బేతేలుపురంలో...

వేమూరు: ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి గురించి వివరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం చేపట్టడం జరిగిందని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు తెలిపారు. మండల కేంద్రంలోని బేతేలుపురం గ్రామంలో మంగళ వారం జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాలు వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దాది సుబ్బారావు, శ్రీక్రాంత్, కోగంటి లవకుమార్, కె.బాలరాజు, బి.విజయ్, పోతుల రవి, వలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటూరులో...



ఇంటూరులో బోర్డు ఆవిష్కరించిన సర్పంచ్ జీవమణి

ఇంటూరు(వేమూరు): ప్రభుత్వం పథకాలు ప్రజలు తెలియజేయటమే జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీపీ రాపర్ల నరేంద్ర అన్నారు. అమర్తలూరు మండలంలోని ఇంటూరు గ్రామ సచివాలయం-1 పరిధిలో మంగళ వారం ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ పథకాలు డిస్ప్లే బోర్డు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీవమణి, మోషే, ఎంపీటీసీ తమ్మా వెంకట రెడ్డి, నోడల్ ఆధికారి నరసింహరావు, తహశీల్దారు మెహర్, వలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

పిట్టువారిపాలెంలో

పిట్టలవానిపాలెం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి తెలిపారు. పిట్టువారిపాలెం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వలంటీర్‌లతో కలిసి ఇంటింటికీ వెళ్లి గతంలో టీడీపీ హయాంలో ఇచ్చిన హామీలను, ప్రస్తుతం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను గతంలో ఎన్ని హామీలు నెరవేర్చారు.

గొరిగపూడి సచివాలయంలో

గొరిగపూడి(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం-1 సచివాలయం పరిధిలో గ్రామ సర్పంచ్ గరిగపాటి మల్లిక అధ్యక్షతన మంగళవారం '' వై ఏపీ నీడ్స్ జగన్ '' (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలో నవరత్నాల లబ్ధిదారుల డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. ఈ సచివాలయం పరిధిలో నవరత్నాల్లో భాగంగా డీబీటీ రూపేణా రూ.18.33 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినట్లు ఈవోపీఆర్డీ, నోడల్ ఆఫీసర్ టి. ఉషారాణి, తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు వరికూటి పున్నయ్య, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, మోర్ల కోటేశ్వరరావు, గరిగపాటి వెంకటేశ్వరరావు, మాతంగి రవీంద్ర, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, పంచాయతీ కార్యదర్శి ఎండీ జిక్రియ, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, గృహ సారధులు, పంచాయతీ వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రతి గడపగడపకు వెళ్లి గత ప్రభుత్వంలో, జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు.



ఆరేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ రత్నప్రసాద్

కొల్లూరులో

కొల్లూరు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారుల కుటుంబాలకు ఎనలేని మేలు చేకూరుతుందని ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం కొల్లూరు సచివాలయం-3 పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు అందజేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆవిష్కరించారు. వైఎస్ఆర్ సీపీ కొల్లూరు మండల కన్వినర్ సూర్యదేవర రామకృష్ణ, వైస్‌ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు బుల్లా నవరత్నం, ఈఓపీఆర్‌డీ రవిబాబు, ఈఓ బి. మల్లిఖార్జున, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిల సుబ్బారావు, నాయకులు నర్ర బుల్లిబాబు, చిలకా ప్రకాశం, పాల్గొన్నారు.

జంపనిలో...

జంపని(వేమూరు): ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామ సర్పంచ్ చుండూరు పెద మరియమ్మ అన్నారు. వేమూరు మండలంలోని జంపని గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళ వారం జంపని గ్రామం నిర్వహించారు. గ్రామ సచివాలయం-1 వద్ద సంక్షేమ పథకాలు డిస్ప్లే బోర్డు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ బుజ్జి, మాజీ ఎంపీపీ బొల్లిశెట్టి ప్రభాకరావు, ఎంపీటీసీ అంకమ్మరావు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

బాపట్ల అర్బన్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం బాపట్ల శాఖా గ్రంథాలయంలో మంగళవారం ఎంఈఓ పి.నిరంజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నిరంజన్ మాట్లాడుతూ మనిషి జీవితాన్ని ఉన్నత స్థానానికి తీసుకువెళ్లేవి పుస్తకాలు అన్నారు. ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పి.సి.సాయిబాబా గ్రంథాలయాలకు వెళ్లి అక్కడ గల జాతీయ నాయకుల జీవిత చరిత్రలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బాలసాయ ప్రియ, ఎం.నరసింహారావు, హర్షత్ కుమార్, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె రూరల్: విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజయసారథి అన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, లైబ్రేరీ ఇన్‌ఛార్జ్ కట్టా స్వాతికుమార్, సిబ్బంది డొక్కు బసవలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చుండూరు(భట్టిప్రోలు): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్య పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని చుండూరు మండలం వలివేరు శాఖా గ్రంథాలయంలో మంగళవారం ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు సౌజన్య ఎంపీటీసీ సభ్యులు ఎ. ప్రవీణ్, ప్రధానోపాధ్యాయురాలు పి. లలిత కుమారి, ఎ. బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు కె. ఫణీంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి జి. రవికుమార్, గ్రంథాలయ అధికారి వి. శివకుమార్ పాల్గొన్నారు.



బాపట్లలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నిరంజన్, గణేషన్

భట్టిప్రోలు: మాటూరు రామారావు శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని మంగళవారం ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ దారా రవి కిరణ్మయి విచ్చేసి వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భట్టిప్రోలు జనార్ధనప్రసాద్, గ్రంథాలయాధికారి కలపాల సుభాష్ చంద్రబోస్, దారా చెన్నయ్య, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కొల్లూరు : గ్రంథాలయాలను చిన్నారులు సద్వినియోగం చేసుకుని మేధోశక్తిని పెంపొందించుకోవాలని కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు అన్నారు. మంగళవారం కొల్లూరు, అనంతవరం శాఖా గ్రంథాలయాలలో 56వ జాతీయ గ్రంథాయల వారోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అనంతవరం సర్పంచి ఉషారాణి, సెక్రటరి మణిరాజ్, గ్రంథాలయాధికారులు వై. రాంబాబు, జి. కనకదుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు కమ్మెల సాంబశివరావు, కనపర్తి మోహన్‌రావులు పాల్గొన్నారు.

అమర్తలూరు(వేమూరు): గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని విశ్రాంతి ఉపాధ్యాయులు బి.రామబ్రహ్మ అన్నారు. అమర్తలూరు మండల కేంద్రంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళ వారం ప్రారంభించారు. పండింట్ జవహర్‌లాల్ నెహ్రూ జయింతి సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు పి.శ్రీదేవి పాల్గొన్నారు.

చెరుకుపల్లి: గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు అని వాటిని వయసుతో తారతమ్యం లేకుండా సద్వినియోగం చేసుకోవాలని చెరుకుపల్లి గ్రంథాలయ శాఖ అధికారిణి కె.అరుణ అన్నారు. 56వ జాతీయ గ్రంథాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రంథాలయ ఆవరణలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చెరుకుపల్లి కొత్తపేట ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించి ఆయన దేశానికి చేసిన సేవల ను విద్యార్థులకు వివరించారు,

నిజాంపట్నం: గ్రంథాలయాలు విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించుకునేందుకు ఎంతో దోహదపడతాయని గ్రంథాలయ అధికారి విజయలక్ష్మీ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని నిజాంపట్నంలోని గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు కె.శ్రీనివాసరావు, ఎస్కే తాజుద్దీన్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తిక శోభ



సూరేపల్లిలో కేదారేశ్వర వాయులింగానికి స్వయంగా అభిషేకాలు చేస్తున్న భక్తులు



చెరుకుపల్లి శివాలయం వద్ద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

భట్టిప్రోలు: కార్తిక మాసం పురస్కరించుకుని మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లోని శివాలయాలు మంగళవారం భక్తులతో కోలాహలంగా మారాయి. శివాలయాలను ఆబాలగోపాలం వేకువజామునే అభ్యంగన స్నానమాచరించి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోలాహలంగా దేవాలయాలు..

కార్తిక మాసం ప్రారంభం కావడంతో దేవతల గుడిగా ప్రసిద్ధి గాంచిన గంగా పార్వతీ సమేత శ్రీ వికలేశ్వరస్వామి దేవాలయం భక్తులతో కోలాహలంగా మారింది. ఈ ఆలయంలో తెల్లవారు జామునే స్వామి వారికి సుప్రభాత సేవ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు జరిపారు.

పెదపులివర్రులో..

పెదపులివర్రులోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రాజరాజ నరేంద్రస్వామి దేవాలయంలో తెల్లవారు జామున ఏకాదశ రుద్రాభిషేకం, నవ హారతులు కల్యాణం నిర్వహించారు. అర్చకులు ఆమంచి సృజన్ కుమార్ పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు శాంతి కల్యాణం జరిగింది. నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పూజలో పాల్గొనే దంపతులకు దివంగత కళాతపస్వి కె. విశ్వనాథ్ తనయుడు నాగేంద్రనాథ్ శేష వస్త్రాలను సమర్పించినట్లు తెలిపారు.

సూరేపల్లిలో...

సూరేపల్లిలో కొలువైన శ్రీ కేదారేశ్వర వాయులింగ దేవస్థానంలో స్వామి వారికి భక్తులు స్వయంగా అభిషేకాలు నిర్వహించేలా నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

కొల్లూరులో..

కొల్లూరు : కార్తిక మాసోత్సవ పూజలు కొల్లూరు మండలంలోని శైవ, వైష్ణవ క్షేత్రాలలో ఘనంగా జరిగాయి. మంగళవారం కార్తిక మాసం ఆరంభమైన సందర్భాన్ని పునస్కరించుకుని తొలి రోజు భక్తులు తెల్లవారుజామున పుణ్య స్నానాలు ఆచరించి ఆలయాలలో దైవదర్శనాలకు తరలివెళ్లారు. మండలంలోని చిలుమూరు ఉభయ రామలింగేశ్వర క్షేత్రం, కోటిపల్లి సోమశేఖరాలయం, కొల్లూరులోని అనంతభోగేశ్వరాలయం, వైష్ణవాలయాలతోపాటు, పెసర్లంక, చింతర్లంక, అనంతవరం, క్రాప గ్రామాలలోని ఆలయాలలో దేవతామూర్తులకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చెరుకుపల్లిలో...

చెరుకుపల్లి: పవిత్ర కార్తిక మాసం తొలిరోజు మంగళవారం మండలంలోని శివాలయాలు దేదీప్యమానంగా శోభిల్లింది. తెల్లవారుజాము నుంచిస్వామివారి దర్శనానికి భక్తులు ముఖ్యమంగా మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శివాయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు,

ఘనంగా బాలల దినోత్సవం

రేపల్లె: బాలల దినోత్సవం సందర్భంగా నియోజక వర్గంలోని వివిధ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి చిన్నారులచే పలుసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత ఎంసీఏ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంసీఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం: ప్రతి ఒక్కవిద్యార్థి జవహర్‌లాల్ నెహ్రూ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిట్టువారిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిశ నరసింహారెడ్డి తెలిపారు. పిట్టువారిపాలెం మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పెదపులివర్రు(భట్టిప్రోలు):బాలల దినోత్సవం పురస్కరించుకుని భట్టిప్రోలు మండలం పెదపులివర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు వాలీబాల్, త్రో బాల్ పోటీలు జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పోటీలను నిర్వహించి బహుమతులను అందచేశారు. పోటీలను ఫిజికల్ డైరెక్టర్ ఆర్ వెంకట పద్మ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్రె రవి పాల్గొన్నారు.

కొల్లూరు: చిల్డ్రన్స్ డే వేడుకలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం చిల్డ్రన్స్ డేను పునస్కరించుకుని తొలుత దేశ మాజీ ప్రధాని జవర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేచి నివాళులు అర్పించారు. కొల్లూరులోని కేరళ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రధాన వీదులలో చిల్డ్రన్స్ డే ప్రాముఖ్యతను వివరించే నినాదాలతో నిర్వహించిన ర్యాలీ పలువుర్ని ఆకట్టుకుంది.



రేపల్లెలో నృత్యప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

పెరవలి(వేమూరు) విద్యార్థులను విద్య పట్ల తీర్చిదిద్దడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు సరోజిని అన్నారు. వేమూరు మండలంలోని పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మంగళ వారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ అండర్ 14, పోటీల్లో ఆడిన కె శ్రీరామ్, కె.కనిష్క ఉపాధ్యాయులు అభినందించారు.